Wanted: 1.Technical Persons for Solar & Industrial RO Plant. Q.: B.Tech. EEE/ Mech., ITI, Exp.: atleast 2 Yrs. Sal.: 13K to 20K based on Exp. 2)Marketing Executives for Aquaculture. Q: MBA Exp.: atleast 2 Yrs. Exp. in Aquaculture Marketing. Good Communications skills. Sal: Min 15K & based on Exp. Age: 22 to 23 Yrs. Job location any where AP. Email: lokesh@geekayhatcheries.com. Ph.: 7093889906.

Wanted Experienced teachers to teach higher Classes for Maths Subject and Upper Primary Classes for English Full Time. Cont: ✆ 95028 34181, 77804 04431, Rjy.

Wanted M/F, Graduate having Aviation experience with MS Excel knowledge, fluency in English, Hindi (preferably Ex. Service man) to work at Reliance Gadimoga, Near Yanam. Cont: ✆ 97036 11666.

Wanted Electrical Engineers Qualified By ITI, Diploma or B.Tech Electrical Engineering Exp:0-10 Years, Place of Work East+ West Godavari Dist. Attractive Salary. Contact: 79950 50571 or Send Resume to gvsprojects.hrvij@gmail.com.

House Keeping Manager wanted to work in Hospital. Kakinada, Contact Cell: 70755 52865.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

CASMOLIFE UNIVERSAL PVT. LTD
PROMISE OF GOOD HEALTH & WEALTH AND HAPPINESS
JOB OPPORTUNITY
Qly : INTER & DEGREE
Salary : 10,000 to 20,000
7 Days Free Training
Address: BIG - MART, AV Apparao Road, RJY.
9849581565, 9030703399

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రొసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

హైదరాబాద్, ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, పురుషులు/ స్త్రీలు కావలెను. భోజన వసతి కలదు. ఫోన్: 9912389555, 9949316903.

హైదరాబాద్‌లో ఇంటి, వంటపని చేయుటకు 2-5 సం॥ ల అనుభవం &వ.25-40 సం॥ లోపు, ఏ బాదరాబందీలేని వంటమనిషి కావలెను. జీతం + వసతి + భో॥ ఫ్రీ. Ph: 94917 98712.

స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఇండియాలో మొట్టమొదటి స్టాండ్ అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ
అడ్వైజర్స్ నియామకం
కనీస వయసు: 18 సం॥లు & ఆపైన
విద్యార్హత: 10వ తరగతి & ఆపైన
- మీకు మీరే బాస్ ◆ జీవిత కాలం మరియు వారసత్వ కమీషన్
- మీ పనివేళలు మీ చేతిలోనే ◆ విదేశీయానం
- మీ సంపాదన మీ చేతుల్లోనే ◆ సొసైటీలో గుర్తింపు

పార్ట్ టైం లేదా ఫుల్ టైం
8096444488

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

రాజమండ్రిలో ప్రముఖ సర్జికల్ షాపునందు పనిచేయుటకు (పురుషులు) సేల్స్‌లో 2 సం॥లు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, జీతం: 15k to 20k. ✆ 92466 42899.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవ చేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం॥ డ్యూటీ. హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నీషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజినీర్స్, పాలిటెక్నిక్, ITI చేసిన అభ్యర్థులు కావలెను. వసతి సదుపాయం కలదు. ✆ 94913 04689.

భువనగిరి ప్రాంతంలో Farm House లో పని చేయుటకు మరియు వ్యవసాయ పనులు, పశువుల పనులు చేయుటకు ముగ్గురు దంపతులు కావలెను. నూతనంగా నిర్మించిన Labour గదులు కలవు. సంప్రదించండి P. మోహన్‌రెడ్డి. Ph: 8008677330.

Wanted Restaurant Staff, సర్వీస్ స్టాఫ్-5, Captains-2, Kitchen Staff కావలెను. Kakinada, Contact Cell: 91362 66666.

WANTED
Need full time Accountant (Age below 35 yrs)
Tally Experience
Spoken English
Salary: 15K to 22 K PM
THE BODHI SCHOOL
Lalitha Nagar, RJY
87122 88551

రొయ్యల ప్రొసెసింగ్ ప్లాంట్, పొన్నాడలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. 1) ఆఫీస్ అసిస్టెంట్ (స్టోర్స్): కంప్యూటర్ పరిజ్ఞానం ఉండి MS Office, ERP/TCS ION సాఫ్ట్‌వేర్ వచ్చి ఉండవలెను. 2) ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జ్. 3) సూపర్‌వైజర్. ఆసక్తి కలిగినవారు మీ బయోడేటాను వాట్సాప్/ మెయిల్ Ph: 89888 49994/ email: ganeshu303@gmail.com చేయగలరు, (ఫోన్ కాల్ చేయకండి).

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

తూ.గో. జిల్లా నిడదవోలు శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల సేవ చేయడానికి హెల్పర్ జీతం: రూ. 12,000/-. వంట సహాయకులు జీతం: రూ. 12,000/- కావలెను. ఉచిత భోజన, వసతి కలదు. సంప్ర॥ ✆ 94933 08199, 94409 42148.

ప్రముఖ సంస్థకు Rjy బ్రాంచ్‌లో Age 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ (Rtd) కావలెను. గృహిణులు కూడా అర్హులు, (డిగ్రీ), (Rtd Emplyకి ప్రత్యేక ప్యాకేజీ కలదు). ✆ 98486 73474.

రాజమండ్రిలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం॥లలోపు వారు కావలెను. సంప్ర॥ ✆ 94914 24433.

WANTED
శ్రీరామ్ చిట్స్ మరియు ఇన్స్యూరెన్స్‌లో పనిచేయుటకు
Executive Trainees
కావలెను
(Future Branch Managers)
Qualification:
MBA/ B.Tech.,
Age: Below 30 Years
Salary + Etc.:
Rs.20,000/- + Incentives
Future:
After 3 to 6 Months Training become Branch Manager.
If you are Interested come along with Certificates to Below Address.
ఇంటర్వ్యూ తేది:
22-10-2024 మంగళవారం
10 AM to 2 PM
SHRIRAM CHITS PVT. LTD.
D.No.: 6-12-5/1, 2nd Floor, Opp: Kotipalli Bus Stand
Inniespeta, Rajahmundry, E.G.Dt.

నిడదవోలులో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం.లలోపు యువకులు కావలెను. సంప్ర॥ ✆ 94914 24433.

Fresh Choice కంపెనీ విస్తరణలో భాగంగా ప్రతి పెద్ద పట్టణములో TSI / Van Salesman అపాయింట్ చెయ్యతలచేరు. Electrical Auto Driving వచ్చిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర : 7738351695.

హోమ్ నర్సింగ్ కొరకు నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కేర్‌టేకర్స్ కావలెను. జీతం 15-25 వేలు, భోజనం + వసతి కల్పించబడును. వైజాగ్. ఫోన్ : 7386029595

హైదరాబాద్ కొంపల్లి సమీపంలో ఇంట్లోనే ఉండి వంటచేయుటకు అనుభవం కల 40 సం॥లోపు స్త్రీ కావలెను. 20 వేలు జీతం+ భోజనం. 88016 38044, 99088 20474.

టీచర్స్ కావలెను. LKG to 10th English Medium. గౌతమ్ హైస్కూల్, తూరంగి, కాకినాడ-16. ✆ 89777 88815, 98664 40878.

రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మెడికల్ రెప్స్ M/F కావలెను మరియు కంప్యూటర్ అనుభవంగల స్టాఫ్ కావలెను. మంచి జీతభత్యములు ఇవ్వబడును. ✆ 94949 15678, 96666 65352.

ఇంటి వద్ద ఉండి పెద్దవారికి సేవ మరియు ఇంటిపని/ వంటపని చేయుటకు వెంటనే స్త్రీలు/ పురుషులు కావలెను, భోజన వసతి కల్పించబడును. సెల్: 9014264844.

వాచ్‌మెన్ ఫ్యామిలీ & వంట మనుషులు (ఆడ) హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు వెంటనే కావలెను. వసతి సదుపాయం కలదు. సంప్ర॥ జయశ్రీ గార్డెన్స్, ఎ.వి.ఎ.రోడ్, రాజమండ్రి. సెల్: 94941 58858.

WANTED
Wanted Teaching faculty with Diploma or B.Tech. qualification in Mechanical and Electrical Engineering.
LAKSHMI Pvt. ITI
P.GANNAVARAM
Ph:93479 56999
laxmi.iti@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ టెలికమ్ కంపెనీ నందు పనిచేయుటకు డేటా ఆపరేటర్స్ (Males) కావలెను. సంప్ర॥ ✆ 99495 51170.

రాజమండ్రిలో ప్రముఖ లోన్స్ (DSA) కన్సల్టెన్సీ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 99493 73676.

అమలాపురం ఆఫీస్ నందు పనిచేయుటకు MS-Officeలో అనుభవం కల్గి Degree or Diploma చదివిన పురుష అభ్యర్థులు కావలెను. Cell: 99669 97010, 96523 25941.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

AA కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు. రాష్ట్రం & ఇతర ప్రదేశాలలో, M/F, Age 20+, స్కిల్ / Un Skill. Call: 8019520131, WhatsApp: 9492250607.

MORE CLASSIFIEDS ON PAGE No. 16

సన్నీ దేవోల్.. జాట్


సన్నీ దేవోల్

బాలీవుడ్ స్టార్ సన్నీ దేవోల్ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రణదీప్ హుడా, సయామీ ఖేర్, రెజీనా తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి 'జాట్' అనే పేరును ఖరారు చేశారు. శనివారం సన్నీ దేవోల్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో సన్నీ పెద్ద ఫ్యాన్‌ను చేత్తో పట్టుకుని యాక్షన్ కోణంలో ఆసక్తికరంగా కనిపించారు. ఈ సినిమాని లార్జర్ దేన్ లైఫ్ యాక్షన్ డ్రామాగా భారీ హంగులతో ముస్తాబు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దీని చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: రిషి పంజాబీ.


మున్నాభాయ్ 3 సన్నాహాలు

మరిన్ని విశేషాలు https://epaper.eenadu.net లో

కృతిశెట్టి



ఈనాడు సినిమా

కీర్తి సురేశ్



కథానాయకుల నుంచి కొత్త కబురు వినిపించిందంటే చాలు.. ఆ తర్వాత సినీప్రియుల్లో మెదిలే తొలి ప్రశ్న 'మా హీరోతో జోడీ కట్టే సొగసరి ఎవర'న్నదే. దీనికి చిత్ర బృందాల నుంచి స్పష్టత వచ్చే లోపే బోలెడన్ని పేర్లు ప్రచారంలోకి వచ్చి ప్రేక్షకుల్ని ఊరించే ప్రయత్నం చేస్తుంటాయి. ప్రస్తుతం ఇలాగే కొందరు హీరోల కొత్త చిత్రాలకు సంబంధించి పలువురు నాయికల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ప్రచారంలోకి వచ్చిన జంటలన్నీ తెరపై మురిపించాలని నియమం లేదు.

ప్రచార ఊరింపేనా.. జంటగా మురిపించేనా!


కథానాయకుడు ఎన్టీఆర్ వరుస విజయాలతో జోరు మీదున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో 'వార్ 2'తో పాటు ప్రశాంత్‌నీల్ సినిమా ఒకటుంది. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్) చిత్రం వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. దీనికోసం తారక్ జనవరి నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నారు. అయితే ఇప్పటికీ చిత్ర బృందం ఇందులో కథానాయిక ఎవరన్నది స్పష్టత ఇవ్వలేదు. ఈ ప్రాజెక్ట్ కోసం మొదట్లో రష్మిక పేరు వినిపించినప్పటికీ ఇప్పుడు రుక్మిణీ వసంత్‌ను పరిశీలనలో ఉంచినట్లు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. 'దసరా' విజయం తర్వాత వీళ్ల కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. పాన్ ఇండియా స్థాయిలో ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్‌ను సంప్రదించినట్లు తెలిసింది. యువ హీరో విష్వక్ సేన్ ప్రస్తుతం చేతి నిండా చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడాయన చేయనున్న కొత్త సినిమాల్లో 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ చిత్రమొకటి ఉంది. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడిందులో నాయికగా కృతిశెట్టిని సంప్రదించినట్లు సమాచారం. ఇప్పటికే కథ చర్చలు పూర్తయ్యాయని.. కృతి సానుకూలంగా స్పందించిందని తెలిసింది.


రుక్మిణి | శ్రద్ధా కపూర్

కాంబో కుదిరిందా?

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న కొత్త చిత్రమేదన్నది ఇంకా తేలలేదు. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. 'అర్జున్ సురవరం'తో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన టి.ఎన్.సంతోశ్.. ఇప్పుడు వెంకీతో ఓ సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. కథానాయిక కీర్తి సురేశ్ ఇందులో కీలక పాత్ర పోషించనున్నట్లు వార్తలు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను నితిన్ సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్ నిర్మించే అవకాశమున్నట్లు ప్రచారం సాగుతోంది.

బజరంగ్‌బలితో బాజీరావ్ సింగమ్


రణ్‌వీర్ సింగ్

ఇతిహాసాల్లో గొప్పగా భావించే రామాయణానికి హీరోల యాక్షన్ తోడైతే ఎలా ఉంటుందో చూపించడానికి వస్తోంది 'సింగమ్ అగైన్'. బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న చిత్రమిది. రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సింగమ్' ఫ్రాంఛైజీలో రూపొందుతున్న ఈ చిత్రంలో మరోసారి బాజీరావ్ సింగమ్‌గా సందడి చేయనున్నారు అజయ్. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఇందులోని మొదటి పాటను విడుదల చేసింది చిత్రబృందం. 'జై బజరంగ్‌బలి..' అంటూ సాగుతున్న ఈ గీతంలో రాముడిలా అజయ్, హనుమాన్‌లా రణ్‌వీర్ పాత్రల్ని, వారి మధ్య ఉన్న అనుబంధాన్ని చూపించారు. హనుమాన్ చాలీసా నుంచి ప్రేరణ పొందిన ఈ ట్రాక్‌ను తమన్ కంపోజ్ చేశారు.


అజయ్

ప్రతినాయకుడిగా.. సహాయనటుడిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు అజయ్. ఇప్పుడాయన ముఖ్య పాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాని సాహిత్ మోత్కూరి తెరకెక్కించారు. ఇది ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు అజయ్.

టిట్ల తర్వాత పటేల్ పాత్రతో ఆ మ్యాజిక్

★ "ఇది భిన్న కోణాలున్న కథ. పూర్తిగా 1980ల నాటి తెలంగాణ నేపథ్యంలో సాగుతుంది. ఓ చిన్న పాప చదువు కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా ఉంటుంది. అలాగే మూఢనమ్మకాలు.. వాటిని అడ్డుపెట్టుకుని బతికే మనుషులు.. మొండితనం.. గ్రామదేవతలు.. ఇలా చాలా కోణాల్ని ఈ కథలో స్పృశించారు దర్శకుడు సాహిత్".

★ "ఈ చిత్ర విషయంలో నాకు సవాల్‌గా అనిపించింది ఈ కథలోని సంస్కృతిని సహజంగా తెరపైకి తీసుకురావడమే. దీంట్లో నేను పటేల్‌గా ప్రతినాయక ఛాయ లున్న పాత్రలో కనిపిస్తా. కొన్ని సీన్స్‌లో చీరకట్టులో కనిపిస్తా. తెలంగాణలో సిగం (దేవుడు పూనడం) అని ఉంటుంది. అది వచ్చినప్పుడు ఆ వ్యక్తులు మాట్లాడే విధానం చాలా భిన్నంగా ఉంటుంది. ఈ పాత్ర చేసేటప్పుడు దాని మీద కొంత హోంవర్క్ చేశా. నేను చేసిన సినిమాల్లో 'విక్రమార్కుడు'లోని టిట్ల పాత్ర నాకెంతో పేరు తెచ్చి పెట్టింది. ఆ తర్వాత అలాంటి పాత్రలు కొన్ని ప్రయత్నించినా ఆ మ్యాజిక్ మళ్లీ కుదరలేదు. కానీ, ఈ సినిమా ఆ లోటు తీరుస్తుందనిపిస్తోంది. నటుడిగా నాకెంతో ఆనందాన్నిచ్చిన పాత్రిది".

★ "ఈ చిత్రసీమలో 25 ఏళ్లుగా నటుడిగా ఉండగలగడం మామూలు విషయం కాదు. ఇన్నేళ్లు ఇక్కడ నిలకడగా కొనసాగడమే నా వరకు పెద్ద గిఫ్ట్. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా 250 సినిమాలు చేసే పరిస్థితి ఇప్పుడు లేదు. ఈ ఏడాది నాకు 'దేవర', 'మత్తువదలరా 2' లాంటి రెండు పెద్ద విజయాలు దక్కాయి. ఇటీవలే నేను 'సింగం అగైన్' చేశాను. 'పుష్ప 2', 'గరుడన్' తెలుగు రీమేక్ తదితర చిత్రాలు చేస్తున్నా".

బతుకే నటన

శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో రిషికేశ్వర్ యోగి తెరకెక్కించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన'. టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, సింధు రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుకను నిర్వహించారు. హీరో సుధీర్‌బాబు, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తదితరులు అతిథులుగా హాజరయ్యారు. "ఈ సినిమాని అందరూ చూసి, ఆశీర్వదించాలని కోరుతున్నా" అన్నారు దర్శకుడు రిషికేశ్వర్.


సింధు, సుధీర్‌బాబు, విశ్వప్రసాద్, రిషికేశ్వర్, శివ

సైన్స్‌కు అతీంద్రియ శక్తులు కలిస్తే.. శంబాల


ఆది సాయికుమార్

ఆది సాయికుమార్ తన రాబోయే సినిమా కోసం సైంటిస్ట్ అవతారమెత్తారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో 'శంబాల' అనే చిత్రంలో నటిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో యుగంధర్ ముని దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆనంది కథానాయిక. శనివారం ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "అతీంద్రియ శక్తులకు సైన్స్ కలిస్తే.. ఆ నిజం కల్పితాల కంటే భయంకరంగా ఉంటుంది" అని వ్యాఖ్యల్ని జోడించింది. దీన్ని షైనింగ్ పిక్చర్స్ పతాకంపై రాజశేఖర్, మహిధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఓ యువకుడి జీవితం స్ఫూర్తితో!


అనన్య, రాకేశ్

రాకింగ్ రాకేశ్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా నిర్మించిన చిత్రం 'కేశవ చంద్ర రమావత్' (కేసీఆర్). గరుడవేగ అంజి తెరకెక్కించారు. అనన్య కృష్ణన్ కథానాయిక. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. నటి అనసూయ, దర్శకుడు సాయి రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. హీరో రాకింగ్ రాకేశ్ మాట్లాడుతూ.. "బంజారా వర్గానికి చెందిన ఓ యువకుడి నిజ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సినిమాని తెరకెక్కించాం" అన్నారు దర్శకుడు అంజి.

ఆ బెల్లంలో తక్కువగా సుక్రోజు శాతం

అన్నవరం నిత్యాన్నదాన సరకుల నిర్ధారణ పరీక్షల్లో వెల్లడి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలోని నిత్యాన్నదానం, ప్రసాదం తయారీల్లో వాడే బెల్లంలో సుక్రోజ్ (తీపి మూలకం), టోటల్ షుగర్స్ శాతం తక్కువగా ఉందని ఆహార కల్తీ నిరోధక శాఖ పరిశీలనలో తేలింది. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో అన్నవరం దేవస్థానంలో వినియోగించే బెల్లం, శనగ పప్పు, నెయ్యి, పంచదార, గోధుమలు, జీడిపప్పు నమూనాలను గత నెల 22న సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. సాంబారు, క్షీరాన్నం, అప్పాల తయారీకి వాడే బెల్లం పరీక్ష ఫలితాలు వచ్చాయి. 9 రకాల పరీక్షలు చేయగా సుక్రోజ్, టోటల్ షుగర్స్ మినహా మిగిలిన అన్నింటిలో ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు తేలింది. సుక్రోజ్, టోటల్ షుగర్ శాతం మాత్రం ఉండాల్సిన ప్రమాణాల శాతం కన్నా తక్కువ ఉందని ల్యాబ్ పరీక్షల్లో వచ్చింది. శనగపప్పు, గోధుమలు, పంచదార, జీడిపప్పు నమూనాలు ఓ ల్యాబ్ పరీక్షల్లో ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు ప్రాథమికంగా తేలిందని సమాచారం. అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు. నెయ్యి నమూనాలకు సంబంధించి ఫలితాలు ఇంకా స్పష్టం కావల్సి ఉందని జిల్లా అదనపు ఆహార తనిఖీ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

న్యాయం చేయాలని 'కార్తికేయ' బాధితుల వేడుకోలు


కార్యాలయం బయట బాధితుల పడిగాపులు

గాంధీనగర్: తమకు న్యాయం చేయాలని ది కార్తికేయ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో డిపాజిటర్లు సహకార శాఖ ఓఎస్డీ మురళీకుమార్‌ను విజ్ఞప్తిచేసుకున్నారు. కాకినాడలోని ది కార్తికేయ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో సుమారు రూ.22 కోట్లు డిపాజిట్లుగా సేకరించి, రెండేళ్ల క్రితం బోర్డు తిప్పేశారు. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. అందులో భాగంగా డీసీసీబీ కార్యాలయంలో సహకార శాఖ ఓఎస్డీ మురళీకుమార్ శనివారం డిపాజిట్ వివరాలపై విచారణ చేపట్టారు. సుమారు 70 మంది నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు. సొసైటీలో దాదాపు రూ. 22 కోట్ల అవినీతి జరిగిందని సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ నిస్సార్ హుస్సేన్ అన్నారు. గతంలో పనిచేసిన ఛైర్మన్, మేనేజర్ల ఆస్తులను అటాచ్ చేయగా, వాటిపై సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్లు రావచ్చని అంచనా వేశామన్నారు. విచారణ పేరుతో పిలుస్తున్నారే తప్ప, తమకు సొమ్ము ఎప్పుడు ఇస్తారో అధికారులు చెప్పట్లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాకినాడలో మద్యం దుకాణంపై వివాదం

కాకినాడ కలెక్టరేట్: కాకినాడలో మద్యం దుకాణం ఏర్పాటుపై శనివారం వివాదం చోటు చేసుకుంది. ఇది రెండు ప్రధాన రాజకీయ పార్టీల నేతల మధ్య వివాదానికి దారితీసింది. లాటరీలో దుకాణం లైసెన్స్ దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి, కాకినాడకు చెందిన మరో వ్యక్తి రాజీవ్‌గృహకల్ప సమీపంలోని ఒకే ప్రైవేటు స్థలంలో దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు లీజు అగ్రిమెంట్ పొందామని చెప్పడంతో విషయం రచ్చకెక్కింది. శనివారం హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి దుకాణం ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టారు. దీంతో కాకినాడ వ్యక్తికి సంబంధించిన మనుషులు వెళ్లారు. వివాదం మొదలవ్వడంతో పోలీసులు వచ్చి సమీక్షించారు. ఇద్దరూ స్థల లీజు అగ్రిమెంట్ పత్రాలు చూపించారు. ఇరువైపుల వ్యక్తుల నుంచి రెండు ప్రధాన పార్టీల నాయకులు రంగంలోకి దిగారు. మద్యం దుకాణాల విషయంలో రాజకీయ నాయకులు జోక్యాన్ని సహించబోమని సీఎం హెచ్చరిస్తుంటే కాకినాడలో ఈ వివాదం చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది.

బాలికను బలిగొన్న విషసర్పం



కరప: విషసర్పం కాటు వేయడంతో ఎనిమిదేళ్ల చిన్నారి మృతి చెందిన విషాద ఘటన కరప మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై టి.సునీత వివరాల ప్రకారం.. సిరిపురానికి చెందిన పులపల్లి నాగరాజు కుమార్తె ఉషశ్రీ(8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. శనివారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో విషసర్పం కాటుకు గురైంది. గమనించిన తల్లిదండ్రులు బాలికకు జ్వరంతో పెద్దాపురం వద్ద నాటు వైద్యం చేయించారు. అనంతరం 108 వాహనంలో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు చిన్నారి ఎడమ కాలికి పాము కాటు గుర్తించి చికిత్స అందించారు. కాగా పరిస్థితి విషమించి చిన్నారి మృతి చెందింది. ఒక్కగానొక్క కుమార్తె అకాల మరణంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

21న ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు

మసీదు సెంటర్ (కాకినాడ): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు ఈనెల 21న కాకినాడ డీఎస్ఏలో జరుగుతాయని జిల్లా అండర్-14, 17 కార్యదర్శి లంకా జార్జి అన్నారు. టెన్నిస్, స్కేటింగ్ తదితర క్రీడల్లో అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు ఎంపిక పోటీలు వేర్వేరుగా ఉంటాయన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి		11,500
కురిడీ (వెయ్యింటికి):		
పాతకాయ:	గండేరా	17,500
	గటగట	15,500
కొత్తకాయ:	గండేరా	16,500
	గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		13,000-13,500
కొత్త (పచ్చి) కాయ		12,500-13,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		3,750
కిలో		260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5.10** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)




గాంధీనగర్: టమాటా - 38, వంకాయలు - 40,56, బెండకాయలు - 34, పచ్చిమిర్చి - 40, కాకరకాయ - 30, బీర - 38, కాలీఫ్లవర్ - 15,20, క్యాబేజీ - 44, క్యారెట్ - 46, దొండకాయలు - 18, బంగాళాదుంపలు - 30,36, ఉల్లి - 45,50, గోరుచిక్కుళ్లు - 30, దోసకాయలు - 34, ఆనపకాయ - 30,35, పొట్లకాయ - 18,20, అరటికాయ - 6,7, చిక్కుళ్లు - 98, చేమదుంపలు - 40, మునగకాడలు - 6,8, బీట్‌రూట్ - 40, కీరదోస - 24, బీన్స్‌గింజలు - 130, అల్లం - 57, క్యాప్సికం - 108, బొబ్బర్లు - 50, చిలకడదుంపలు - 32, నిమ్మకాయలు(డజన్) - 24,48,54.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- విశ్వం, వెట్టయాన్ ది హంటర్, ఇద్దరు, జనక అయితేగనక, సత్యం సుందరం, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- దిడెవిల్, విశ్వం, దేవర పార్ట్ 1, మానాన్న సూపర్‌హీరో, లక్ష్మీ- కల్లుకాంపౌండ్(ఉ,సా), ఇద్దరు(మ,రా), సత్యగౌరి- లవ్‌రెడ్డి, తిరుమల - వెట్టయాన్ ది హంటర్, సిఅండ్‌సీ 1- జనక అయితేగనక, సీఅండ్‌సీ 2- శ్వాగ్, శ్రీప్రియ - మార్టిన్, పద్మప్రియ- దేవర పార్ట్ 1, సూర్య1(వాకలపూడి) - దేవర పార్ట్ 1, సూర్య 2- జనక అయితేగనక(ఉ,సా)విశ్వం(మ,రా), శ్రీశ్రీనివాసా(వేళంగి)- వెట్టయాన్ ది హంటర్(ఉ.సా)విశ్వం(మ.రా).

కళ్లకు గంతలు..
ఆరునెలలకే గుంతలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లు నగరపాలక సంస్థ ఇంజినీర్లు ఇష్టారీతిన వ్యవహరించారు. బాగున్న రహదారులపైనే రోడ్డు వేశారు. అప్పట్లో స్థానిక వైకాపా ప్రజాప్రతినిధి చెప్పిందే వేదంగా పనులకు పరిపాలనా ఆమోదం ఇచ్చేశారు. అప్పట్లో చేపట్టిన పనులు కొన్ని నెలల వ్యవధిలో ధ్వంసమవుతున్నాయి. నాణ్యతకు తిలోదకాలిచ్చి పర్సంటేజీలే పరమావధిగా పనులు కానిచ్చేశారు. ఎన్నికల తర్వాత ఎలాగూ బదిలీ అనివార్యం అనే భావనతో పనులు పర్యవేక్షించలేదు. గుత్తేదారులకు వత్తాసు పలుకుతూ నాణ్యతకు తూట్లు పొడిచారు. ఎన్నికలకు ముందు ఆరు నెలల కిందట సాలిపేటలోని ఇంధనవారి వీధిలో రూ.20 లక్షలతో సీసీ రహదారులు నిర్మించారు. ఇక్కడ రోడ్లు బాగున్నా మళ్లీ వేయడం గమనార్హం. పోనీ అదేమైనా అద్భుతమా అంటే అదీ లేదు. సీసీ రోడ్డు వేస్తే కనీసం 20 ఏళ్లు బాగుండాలి. కానీ అప్పుడే గుంతలు గుంతలు పడ్డాయి. నగరపాలక సంస్థలో ఏళ్ల తరబడి పాతుకుపోయి, వాటర్‌వర్క్సు విభాగంలో చక్రం తిప్పిన ఒక ఏఈ నిర్వాకంతోనే ఈ పరిస్థితి దాపురించిందని కార్పొరేషన్ వర్గాల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన బదిలీపై వెళ్లిపోగా ప్రజలకు మాత్రం కష్టాలు మిగిలాయి. ఇక్కడ వేసిన రహదారులకు కల్వర్టులు కూడా నిర్మించకుండా వదిలేశారు. బిల్లులు మాత్రం చేసేశారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో విచారణ చేయిస్తే మరిన్ని అవకతవకలు వెలుగుచూసే అవకాశం ఉందనే వాదన బలంగా వినిపిస్తోంది.



సాలిపేట ఇంధన వారి వీధిలో సీసీ రోడ్డుపై గుంతలు



కల్వర్టు నిర్మించకుండా వదిలేశారిలా..

సృజన బాల.. సంతోషాల హేల

పిల్లలకు చదువు ఒక్కటే ప్రపంచం కాకూడదు. వారిలో సృజనాత్మకతను వెలికితీస్తూ.. ప్రతిభను ప్రోత్సహిస్తే అద్భుతాలు చేస్తారు. మరింతమందికి ఆదర్శంగా నిలుస్తారు. ఈ సంగతి ఆ విశ్రాంత ఉపాధ్యాయులకు బాగా తెలుసు. వృత్తిలో ఉన్నంత కాలం విద్యార్థులను ప్రోత్సహించారు. పదవీ విరమణ తర్వాత కూడా చిన్నారుల కోసం ఏదైనా చేయాలని భావించారు. తమ సొంత సొమ్ముతో ఉచితంగా పలు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. వారే నోరి బలరామకృష్ణ, అంగర గోపాలకృష్ణలు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

ప్రతిభకు బాలవేదిక

కాకినాడకు చెందిన నోరి బలరామకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పనిచేసేవారు. వెనుకబడిన విద్యార్థులకు సైతం అర్థమయ్యేలా బోధించేవారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. చిన్నారులో ప్రతిభను వెలికితీయాలని 1995లో బాల వేదిక ఏర్పాటు చేశారు. ఇష్టాంగా నేర్చుకునేలా హాస్యవల్లరి పేరుతో సైన్స్, లెక్కలు, సోషల్‌లోని పలు అంశాలను బోధిస్తున్నారు. ఆ సబ్జెక్టులపై ఉండే భయాన్ని తొలగిస్తున్నారు. పలు రకాల పోటీలు పెట్టి, బహుమతులతో ప్రోత్సహిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారికి ఇంద్రజాలం నేర్పిస్తున్నారు. మంచి వక్తగా ఎదిగేందుకు అవసరమైన భావవ్యక్తీకరణ అంశాలు బోధిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 1,000కు పైగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇవన్నీ ఈయనకు వచ్చే పింఛను సొమ్ముతోనే చేస్తున్నారు. ప్రశ్నలపెట్టె, వ్యాఖ్యాత, వెన్నముద్దలు, అక్షర సత్యాలు, గురుదేవోభవ, నవ్వండి-నవ్వించండి వంటి అనేక పుస్తకాలను రచించి, పిల్లలకు ఉచితంగా ఇస్తున్నారు.



భావ వ్యక్తీకరణపై బోధిస్తున్న బలరామకృష్ణ

పిల్లల కోసం బాలమందిరం



ఇంట్లో ఓ గదిని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కేటాయించారిలా..

కాకినాడకు చెందిన అంగర గోపాలకృష్ణాచార్యులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేసేవారు. పిల్లల కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో 2017లో తన తల్లి అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బాల మందిరం పేరుతో సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు జమునానగర్ కాలనీలోని తన ఇంటిలో బాలల సభ నిర్వహిస్తున్నారు. బాలల మందిరం పేరుతో కథలు, పాటలు, పద్యాలు, ఆటలు, ఒరిగామి, పప్పెట్రీ, థియేటర్ ఆర్ట్స్, కంప్యూటర్ తదితర అంశాలకు సంబంధించి ఆయా నిపుణులతో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. జాతీయ పండగలు, పర్వదినాల్లో పోటీలు పెడుతూ బహుమతులు ఇస్తున్నారు. వేసవి సెలవుల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. పిల్లలతో నాటికలు వేయిస్తూ థియేటర్ ఆర్ట్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. సొంత సొమ్ముతో ఇవన్నీ చేపడుతున్నారు. బాలసాహిత్యంపై మక్కువతో కృష్ణశ్రీ కలం పేరుతో చందమామరావే, సరదా సరదా పదాలు, సరదా సరదా వేషాలు, విద్యాకిరణాలు, బాల ప్రపంచంలో కథలు వంటి పలు పుస్తకాలు రచించారు.



పోషకాహార కిట్ల పంపిణీ

గాంధీనగర్: రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడు ఎస్.శ్రీకాంత్ అధ్యక్షతన రోటరీ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్లబ్ అధ్యక్షుడు ఎస్.శ్రీకాంత్ వ్యక్తిగతంగా వెయ్యి డాలర్ల విరాళం అందజేశారు. క్లబ్ సభ్యులంతా గవర్నర్‌ను సత్కరించారు. అనంతరం సుమారు రూ.60 వేల విలువైన పోషకాహార కిట్లను పిల్లలకు అందజేశారు. ధనసాగర్ ప్రసాద్, దామెర శ్రీకాంత్, స్వరూప్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఖాళీల భర్తీ తుది జాబితా విడుదల

సాంబమూర్తినగర్, కాకినాడ నగరం: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుపుతున్న కస్తూర్బా బాలికల విద్యాలయాల(కేజీబీవీ)ల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణాల పరిశీలన పూర్తయిందని డీఈవో పి.రమేష్ తెలిపారు. మెరిట్ జాబితా రూపొందించి ఎస్ఎస్ఏ వెబ్‌సైట్లో ఉంచినట్లు వివరించారు. అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోగా సమగ్ర శిక్ష కార్యాలయంలో తెలియజేయాలన్నారు. బోధనా సిబ్బంది భర్తీలో భాగంగా టైప్-3 కింద పీజీటీ, జంతు, వృక్ష, భౌతిక, రసాయన శాస్త్రాల్లో ఉపాధ్యాయుల నియమానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

నవంబరు 2న మెగా రక్తదాన శిబిరం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: న్యూరో స్టార్ హాస్పటల్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 2న ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు హాస్పటల్ అధినేత, న్యూరోసర్జన్ డా.ఎం.అశోక్‌కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను యువసేన బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు సతీష్‌తో కలిసి శనివారం విడుదల చేశారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ 'రక్తదానం చేద్దాం-ప్రాణాన్ని కాపాడుదాం' నినాదంతో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసుపత్రి ఎండీ జ్యోతుల సతీష్, మేనేజర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కాల్షియంతో దృఢంగా ఎముకలు

మసీదు సెంటర్: పిల్లల్లో కండరాల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఏటా ప్రపంచ పీడియాట్రిక్ బోన్, జాయింట్ డే నిర్వహిస్తున్నట్లు ఐడీఏ రాష్ట్ర కన్వీనర్ డా.అడ్డాల సత్యనారాయణ, ఎముకల వైద్యనిపుణులు డా.బొండా సూర్యారావు తెలిపారు. కాకినాడ ఐడీఏ ఆధ్వర్యంలో భానుగుడి వద్ద సన్‌రైజ్ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. కాల్షియం ఉన్న ఆహారంతో ఎముకలు దృఢంగా తయారవుతాయన్నారు. డా.నాగేంద్ర, డా.చైతన్య, డా.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రతన్‌టాటా సేవలు మరువలేనివి

మసీదు సెంటర్: దేశానికి రతన్‌టాటా అందించిన సేవలు మరువలేనివని శివశంకర్ టాటా షోరూం జీఎం సుబ్బు, సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ పేర్కొన్నారు. శనివారం మున్సిబు వీధిలోని హరీష్ స్పోర్ట్స్ వద్ద సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పూర్వపు లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీరావు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షల విలువైన యంత్రాల అందజేత

గాంధీనగర్: బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్‌కు లయన్స్‌క్లబ్ సంకల్ప్ చార్టర్ ప్రెసిడెంట్ సామా రాజేశ్వరి రూ.1.50 లక్షల విలువైన యంత్రాలు అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ల్యాబ్ ఛైర్మన్ బాదం బాలకృష్ణ, లయన్స్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ చేతులమీదుగా వీటిని అందజేశారు. సంకల్ప్ ప్రెసిడెంట్ లక్ష్మీలావణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాదం బాలకృష్ణ, ఈశ్వర్‌కుమార్‌లు మాట్లాడారు. దాతలు మాట్లాడుతూ క్లినికల్ సేవలను గుర్తించే ఈ సాయం చేస్తామన్నారు. రీజనల్ ఛైర్మన్ రాజేశ్వరి, వీఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ ఎం.రాధ, సీతారామరాజు, ఉమామహేశ్వరరావు, ఎస్.లక్ష్మీప్రసన్న, రమేష్ పాల్గొన్నారు.

పోటీలతో పిల్లల్లో సృజనాత్మకత

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ప్రతిభకు మెరుగులు దిద్దేలా 'ఈనాడు' నిర్వహించే పోటీలతో పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని కాకినాడ భాష్యం పాఠశాలల జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు పేర్కొన్నారు. నగరంలో శాంతినగర్ భాష్యం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'ఇంటర్నెట్ వినియోగంతో లాభనష్టాలు, సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇందులో సీహెచ్‌వైవీఆర్ ఫణీశ్వర్(10వ తరగతి), జీవీ సుబ్రహ్మణ్యం(9వ తరగతి), ఎస్.రిషిత శ్రీఅపర్ణ(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను జోనల్ ఛైర్మన్ చేతులమీదుగా విజేతలకు అందజేశారు. ప్రిన్సిపాల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్, కె.కళ్యాణి విజేతలను అభినందించారు.



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు



విజేతలతో భాష్యం పాఠశాలల జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు తదితరులు

కొత్త రేషన్ దుకాణాలకు తాత్కాలిక బ్రేక్..!

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో రేషన్‌కార్డుల విభజనను అనుసరించి కొత్త దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక బ్రేక్ పడింది. జిల్లాలో 141 కొత్త దుకాణాలకు సంబంధించి ఆదివారం ఆర్డీవోలు నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉండగా, కొంతకాలం ఆపాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందాయి. గతంలో కొత్త దుకాణాల ఏర్పాటుకు సంబంధించి 141 మంది డీలర్లకు సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు. అభ్యంతరాలు స్వీకరించారు. ఇక నోటిఫికేషన్ అన్న సందర్భంగా మళ్లీ నిలిపివేశారు. కొందరు డీలర్లు హైకోర్టును ఆశ్రయించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. రేషనలైజేషన్ పరిధిలోకి వచ్చే డీలర్లకు నోటీసులు ఇవ్వాలని శనివారం సంయుక్త కలెక్టర్ రాహుల్‌మీనా ఆదేశాలు జారీ చేశారు. వారి నుంచి వచ్చే అభ్యంతరాలను ఆర్డీవోలు, తహసీల్దార్లు స్వీకరించి, వాటిని కలెక్టర్‌కు నివేదించాలన్నారు. పరిశీలన అనంతరం కలెక్టర్ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు ఆదేశం

కాకినాడ కలెక్టరేట్: నగరంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ వద్ద ప్రధాన డ్రెయిన్‌పై ఉన్న దుకాణాలను మూడు రోజుల్లో తొలగించాలని మున్సిపల్ కమిషనర్ భావన యజమానులకు శనివారం నోటీసులు జారీ చేశారు. ఈనెల 17న 'ఈనాడు'లో 'మెహర్‌నగర్ మొర వినేదెవరు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. మురుగునీటి కాలువను ఆక్రమించి దుకాణాలు పెట్టారని, పూడిక తొలగింపునకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీనిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. యజమానులు ప్రత్యామ్నాయం చూసుకోవాలన్నారు. స్థానికుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపడతామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

వెలగని దీపాలు



సమస్య: గొడారిగుంట రాధానగర్‌లో 3-17-50/8 డోరు నంబరు వద్ద గల వీధి దీపం కొన్ని రోజులుగా వెలగట్లేదు. రాత్రిపూట చీకటి కారణంగా ఇబ్బందిగా ఉంటోంది. – ఎన్‌వీ సత్యనారాయణ, గొడారిగుంట

సమాధానం: సిబ్బందిని పంపి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

– సాంబశివరావు, ఏఈ, నగరపాలకసంస్థ

చెత్త తరలించట్లేదు..



సమస్య: 41వ డివిజన్ గాంధీనగర్ మల్లయ్య అగ్రహారం ప్రాంతంలో ఓ దుకాణం కారణంగా చెత్త పేరుకుపోతోంది. చాలా రోజులుగా వాటిని తరలించట్లేదు. దుర్వాసన వస్తోంది. –స్థానికులు, గాంధీనగర్

సమాధానం: సిబ్బందిని పంపి చెత్త తరలించే ఏర్పాటు చేస్తాం.

–శానిటరీ ఇన్‌స్పెక్టర్, నగరపాలకసంస్థ

గుంతల రోడ్లతో ఇబ్బందులు..

కాకినాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి జగన్నాథపురం వరకు రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. రాకపోకల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనబడక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 91548 46719

సమయం.. ఎంతో అమూల్యం



సదస్సు ప్రారంభిస్తున్న విశ్రాంత జేడీ లక్ష్మీనారాయణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: సమయం విలువైనదని, సామాజిక మాధ్యమాల మోజులో వృథా చేసుకోవద్దని సీబీఐ విశ్రాంత జేడీ వీవీ లక్ష్మీనారాయణ సూచించారు. లయన్స్‌క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో స్ఫూర్తి పేరుతో సూర్యకళామందిరంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి లక్ష్మీనారాయణ, క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్, జేఎన్‌టీయూకే ఇన్‌ఛార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ, మైండ్ ట్రీ సీఈవో డాక్టర్ వై.నాగేంద్రకుమార్, శిశు సంక్షేమశాఖ మాజీ ఛైర్‌పర్సన్ పద్మావతి, లయన్స్ పూర్వపు గవర్నర్ బాదం బాలకృష్ణలు జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. క్లబ్ ప్రెసిడెంట్ ప్రకాష్ అధ్యక్షత వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రీల్స్ కారణంగా ఏకాగ్రత కోల్పోతున్నారన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కష్టపడాలన్నారు. పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత వృద్ధులుగా మారుతున్నారన్నారు. ఈశ్వర్‌కుమార్, మురళీకృష్ణ, డాక్టర్ వై.నాగేంద్రకుమార్, పద్మావతి మాట్లాడుతూ సానుకూల దృక్పథం పెంచుకోవాలని, దేశానికి సేవ చేయాలన్నారు. లయన్స్ పూర్వపు గవర్నర్ బాదం బాలకృష్ణ, పాస్ట్ గవర్నర్ వి.సూర్యనారాయణ, వి.కోటేశ్వరరావు, చిట్నీడి శ్రీనివాసు, మెట్టా రాధ, రాజేశ్వరి, నాగేంద్రకుమార్, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు యంత్రాంగం సమాయత్తం కావాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జేసీ రాహుల్‌మీనాతో కలిసి శనివారం ఆయన సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు మార్గదర్శకాలు ఇచ్చిందని, దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. గోదావరి, ఏలేరు, పంపా, సుబ్బారెడ్డిసాగర్ ఆయకట్టు కింద ఉన్న నీటి సంఘాలకు సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా అడంగల్‌ను అనుసరించి, రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రాదేశిక నియోజకవర్గం పరిధి నిర్ణయానికి జలవనరులు, రెవెన్యూశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. డీఆర్వో డి.తిప్పేనాయక్, జలవనరుల శాఖ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, ఈఈ శేషగిరిరావు, పుష్కర ఈఈ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ రాహుల్‌మీనా

రైతుబజార్ల పరిశీలన.. ధరలపై ఆరా

గాంధీనగర్: కూరగాయలు, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద రైతుబజార్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉల్లి నాణ్యత, కందిపప్పు, పప్పులు, ప్రత్యేక కౌంటర్లలో విక్రయిస్తున్న నూనెలు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తరపున అమ్ముతున్న బియ్యం కౌంటర్లను పరిశీలించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జూనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్ ఎస్.మోహనరావు, రైతుబజార్ ఎస్టేట్ అధికారులు కృష్ణారావు, గోవిందరాజులకు సూచించారు. రైతుబజార్ షెడ్డు కూలే స్థితిలో ఉన్నందున పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. విషయం కోర్టులో ఉందని, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

వినూత్న బోధనతోనే అపార అవకాశాలు

గాంధీనగర్: సాంకేతిక యుగంలో అధ్యాపకులు వినూత్నంగా బోధించాలని యూసీఈకే ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎన్.మోహనరావు అన్నారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో యూసీఈకే సీఎస్ఈ విభాగంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఏఐ అండ్‌ఎంఎల్ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ 4.0 అంశంపై రెండు రోజుల కార్యక్రమం శనివారం ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో ఎంతో ప్రయోజనమన్నారు. పలువురు మాట్లాడుతూ సాంకేతిక పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ తదితర అంశాలను వివరించారు. అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

క్లాప్ డ్రైవర్లకు వేతన బకాయిలు చెల్లించాలి

కాకినాడ కలెక్టరేట్: నగరపాలక సంస్థ పరిధిలో క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) వాహన డ్రైవర్లకు రెండు నెలల బకాయి వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ మేరకు శనివారం అదనపు కమిషనర్ సుధాకర్‌కు సీఐటీయూ నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇంటింటా చెత్త సేకరణ చేస్తున్న హూపర్ టిప్పర్ వాహనాలపై తక్కువ వేతనానికి పనిచేస్తున్నామని, వేతనాలు సకాలంలో ఇవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వకపోతే ఈనెల 25 నుంచి వాహనాలు నిలిపేస్తామన్నారు. సమస్య పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ సుధాకర్ హామీ ఇచ్చారు.

రూ.లక్ష విరాళం

గాంధీనగర్: పేద విద్యార్థులకు అండగా ఉంటున్న శ్రీయువసేన సహాయ నిధి ద్వారా మరిన్ని సేవలందించాలని యువ నాయకుడు తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా శ్రీయువసేన సహాయ నిధికి రూ.లక్ష విరాళం అందజేశారు. శ్రీయువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్ మాట్లాడుతూ ఈ మొత్తంతో దత్తత తీసుకున్న నలుగురు పిల్లలకు ఫీజులు చెల్లిస్తామన్నారు.



నగదు అందజేస్తున్న తోట పృథ్వీరాజ్

జీజీహెచ్ అభివృద్ధికి కృషి

సాంబమూర్తినగర్, కాకినాడ నగరం: జీజీహెచ్ సభ్యుడిగా తెదేపాకు చెందిన ప్రముఖ వైద్యుడు డా.కొండమూరి సత్యనారాయణ నియతులయ్యారు. ఈయన తొమ్మిదేళ్లపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలు అందించారు. కొంతకాలంగా తెదేపాలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సిఫార్సు మేరకు అభివృద్ధి కమిటీ సభ్యుడిగా నియమితులైనట్లు నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీజీహెచ్ అభివృద్ధి, పేదలకు మరింత వైద్య సదుపాయాలు అందేలా కృషిచేస్తానన్నారు. శనివారం కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ రాహుల్‌మీనాను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రాజాట్యాంక్ వద్ద స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రెండో రోజైన శనివారం జరిగిన పోటీలకు రాష్ట్ర ఎస్‌జీఎఫ్ అసిస్టెంట్ కార్యదర్శి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్-11, 14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు రోడ్డు, రింక్‌ల్లో స్కేటింగ్‌లు నిర్వహించామని ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 జిల్లా కార్యదర్శి లంకా జార్జి తెలిపారు. డీఎస్‌ఏ డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్, జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి దొరస్వామిరాజు, కోశాధికారి సీహెచ్ రమేష్, జిల్లా పీఈటీ అసిసోయేషన్ అధ్యక్షకార్యదర్శులు వి.రవిరాజు, కె.నూకరాజు, ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 జిల్లా అసిస్టెంట్ కార్యదర్శులు జి.సునీల్‌కుమార్ కె.పరుశురాం, పీఈటీలు రవిసుందర్, కౌర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు కిట్లు అందజేస్తామన్నారు. అందుకు ప్రభుత్వం ప్రతి క్రీడాకారుడికి రూ.350 కేటాయించిందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు సత్తాచాటారు. రింక్‌లో జరిగిన పోటీల్లో అండర్-11 బాలుర విభాగంలో సత్తి సుందర్‌రెడ్డి, అండర్-14 బాలికల విభాగంలో కె.భవ్యశ్రీ, బాలుర విభాగంలో మహిధర్ రాజ్‌కుమార్, అండర్-17 బాలికల విభాగంలో మెహనాజ్ మహ్మద్, అండర్-19 బాలికల విభాగంలో డి.షర్మిష సత్య ప్రథమ స్థానాల్లో నిలిచారు. * రోడ్డు-3లో జరిగిన పోటీల్లో అండర్-11 బాలుర విభాగంలో సత్తి శ్యామ్ సుందర్‌రెడ్డి, అండర్-14 బాలికల విభాగంలో కె.భవ్యశ్రీ మొదటి స్థానంలో నిలవగా, కె.మాధురి మూడో స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో ఆర్.శ్రీఅఖిల్ రుషి వర్మ రెండోస్థానంలో నిలిచాడు.



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ



రోడ్డుపై స్కేటింగ్‌లో తలపడుతున్న క్రీడాకారులు

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం


సామూహిక పూజల్లో భక్తులు

వైభవం.. బాబా పుణ్యతిథి ఉత్సవం

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: రమణయ్యపేట గ్రామంలో ఏపీఐఐసీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో బాబా పుణ్యతిథి ఉత్సవం, దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమ పూజలు వైభవంగా జరిపారు. బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వల్లభస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం: శృంగార వల్లభస్వామిని దర్శించుకోవడానికి శనివారం భక్తులు తరలివచ్చారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు దర్శనం ద్వారా రూ.2,48,948 ఆదాయం వచ్చిందని ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు పాల్గొన్నారు.

పిఠాపురం: జగ్గయ్యచెరువు సాయిబాబా ఆలయంలోని శ్రీభక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలను భక్తులు కనులపండువగా నిర్వహించారు. విశేష పుష్పాలతో స్వామిని అలంకరించారు.

సామర్లకోట: కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయ ఉపాలయాల్లోని వీరభద్రునికి ఘనంగా పూజలు నిర్వహించారు.

నేను, నాబిడ్డ బతికి ఉన్నామంటే చంద్రబాబు వల్లే: ఆరుద్ర

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: 'వైకాపా ప్రభుత్వంలో నన్ను, దివ్యాంగురాలైన నా బిడ్డను చిత్రహింసలకు గురిచేశారు. నేడు మేము బతికి ఉన్నామంటే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కారణం. వాళ్లకు ధన్యవాదాలు తెలుపుతున్నాను' కాకినాడకు చెందిన రాజులపల్లి ఆరుద్ర సామాజిక మాధ్యమాల ద్వారా వారణాసి నుంచి ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తే కూటమి ప్రభుత్వంలో పోలీసులు చాలా సహకారం అందిస్తున్నారని ఆమె సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తన కోర్టు కేసులు చూస్తున్న తెదేపా లీగల్ సెల్ పోసాని వెంకటేశ్వర్లు, ఎంపీ హరీష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈటీవీ, ఈనాడు బృందం కూడా చాలా సహాయం చేశారు. నాబిడ్డ బతికి ఉండడానికి మీరే కారణం. కేసులో ఛార్జిషీట్‌కు ఫైల్ చేసి నాబిడ్డకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నానంటూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.

మంచినీటి ప్లాంటుకు మరమ్మతులు

స్పందనకు స్పందన

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల గొంతు తడపడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రూ.12 లక్షలతో నాడు-నేడు పథకంలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు మంచినీటి ప్లాంట్లు మరమ్మతులకు గురయ్యాయి. కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత గుత్తేదారుకు సమాచారం ఇచ్చినా స్పందించలేదు. దీంతో ఈ నెల 6న 'ఈనాడు'లో 'కళాశాల..దప్పికతో చదివేదెలా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ స్పందించి, ప్లాంట్లకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అధికారులు స్పందించి రెండు ప్లాంట్లకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తెచ్చారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

పెద్దాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. భిక్షాటనలో ఉన్న వీధి బాలలను గుర్తించాలన్నారు. జిల్లా మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖాధికారిణి కె. ప్రవీణ, బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావు, బాలల పరిరక్షణ విభాగం పీవోఎన్ఐసీ జె.విజయ, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, సీడీపీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, సూపర్‌వైజర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ఏర్పడిందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దాపురం మండలం తిరుపతి, చదలాడ, దివిలి గ్రామాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి(బాబు), ఎంపీపీ పెంకే సత్యవతి, తిరుపతి సర్పంచి మొయిళ్ల కృష్ణమూర్తి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీలలిత తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే చినరాజప్ప దర్శించారు. స్వామివారి శేష వస్త్రాలు, జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను ఈవో ఆర్వీ చందన ఎమ్మెల్యేకు అందజేశారు.

నడకమార్గం పనులు మొదలయ్యేనా!

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పురపాలక హోదాతో గొల్లప్రోలు నగర పంచాయతీగా ఉన్నతీకరణ చెందినా.. పలు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. గొల్లప్రోలు పట్టణ నడిబొడ్డున 13 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మొగలి సూర్యుడు మంచినీటి చెరువు ఆధునీకరణ పనులు నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. గొల్లప్రోలు ప్రజల చిరకాల వాంఛ అయిన వాకింగ్‌ట్రాక్ (నడకదారి) పనులు ప్రారంభమైన కొద్దిరోజులకే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఆరు నెలలుగా పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి.


చెత్తాచెదారాలతో చెరువు చుట్టూ వాకింగ్‌ట్రాక్

ఎన్నికల నియమావళి అంటూ..

స్థానిక సూర్యుడు చెరువును ఆధునీకరించి చుట్టూ గట్టుపై వాకింగ్‌ట్రాక్ నిర్మించాలని దీర్ఘకాలంగా ప్రతిపాదనలు గతంలో రూపొందించారు. దీంతో 2022 సంవత్సరంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 99 లక్షలు మంజూరయ్యాయి. వాకింగ్‌ట్రాక్ నిర్మాణంతో పాటు చెరువు చుట్టూ గట్టుపై పచ్చదనాన్ని పెంచే పనులు చేపడతామని అధికారులు తెలిపారు. పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించారు. నాలుగు నెలల కొనసాగిన పనులను ఎన్నికల నియమావళి అంటూ నిలిపివేశారు. అప్పటి నుంచి నేటికీ పనులు ముందుకు కదలలేదు. దీంతో చెరువుగట్టుపై వాకింగ్‌ట్రాక్ కోసం వేసిన కాంక్రీటు రాళ్లు ఊడిపోతున్నాయి. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని స్థానికులు వాపోతున్నారు. వాకింగ్‌ట్రాక్ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని భావించిన గొల్లప్రోలు ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు ఉపకరిస్తుందని, చెరువు ఆహ్లాదకరంగా మారుతుందని భావించారు. పనులు నిలిచిపోవడం అక్కడ అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. పరిసర ప్రాంతాల వ్యాపారులు, ప్రజలు విషసర్పాల బెడదపై ఆందోళన చెందుతున్నారు. చెరువు ఆధునీకరణ, వాకింగ్‌ట్రాక్ నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

గుత్తేదారున్ని ఆదేశించాం..

వాకింగ్‌ట్రాక్ నిర్మాణ పనులు తిరిగి చేపట్టాలని గుత్తేదారుని ఆదేశించాం. ఆగిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

- రవికుమార్, నగర పంచాయతీ కమిషనర్

జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు బోధన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు ఆర్‌జేడీ జి.నాగమణి ప్రత్యేక బోధన చేశారు. గొల్లప్రోలు మండలం ఎ.కె.మల్లవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. 3, 4, 5 తరగతుల విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. 6, 7 తరగతుల విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరీక్షించారు. 8, 9 తరగతులకు ప్రణాళికాబద్ధంగా బోధన, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ నిర్వహణపై విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాది పది ఫలితాలపై ఉపాధ్యాయులను అభినందించారు. హెచ్ఎం వై.చంద్రశేఖరరావు, ఎంఈవో-2 బి.వెంకటశివప్రసాద్, సీఆర్పీ ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల లోగో ఆవిష్కరణ

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 15, 16, 17 తేదీల్లో పెద్దాపురంలో నిర్వహించనున్న కాకినాడ జిల్లా సీపీఎం మహాసభల సందర్భంగా శనివారం స్థానిక యనమల సూర్యారావు స్మారక భవనంలో ఆ పార్టీ నాయకులు లోగోను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం సీపీఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్. శ్రీనివాస్, జి. సత్తిబాబు, కేదారి నాగు, డి. కృష్ణ, రొంగల సుబ్బలక్ష్మి, పెంటయ్య, గాడి సత్యవతి, చల్లా విశ్వనాథం, డి. క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండగతో రోడ్లకు మహర్దశ


చేబ్రోలులో శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన ఇన్‌ఛార్జి శ్రీనివాస్


పేపకాయలపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పల్లె పండగ కార్యక్రమంతో రోడ్లకు మహర్దశ వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వర్మ పేర్కొన్నారు. మండలంలోని చేబ్రోలు, దుర్గాడ, ఎ.విజయనగరం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణంరాజు, ఎంపీడీవో స్వప్న, ఈవోపీఆర్డీ కుమార్, ఏపీవో కొండలరావు నాయకులు పాల్గొన్నారు.

పిఠాపురం: గత అయిదేళ్లుగా వైకాపా పాలనలో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. పిఠాపురం మండలంలోని చిత్రాడ, నవఖండ్రవాడ, గోకివాడ, నరసింగపురం, కోలంక, మాధవపురం గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

కరప: వైకాపా అయిదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కరప శివారు పేపకాయలపాలెం, పెనుగుదురు, నడకుదురు, గురజనాపల్లి, ఉప్పలంక గ్రామాల్లో ఆయన పర్యటించి పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే చిక్కాల రామచంద్రరావు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎం. అనుపమ, భోగిరెడ్డి కొండబాబు, బి. గంగాధర్, బండారు మురళి, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల పూజలు నేడు

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఆదివారం కాంట్రాక్టు ఉద్యోగులు పూజలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు బీఎస్ఆర్ శర్మ తెలిపారు. జీవో 114 ఉత్తర్వులు వచ్చినప్పటికీ, చట్టప్రకారం విద్యాశాఖలోని లెక్చరర్లను తప్ప మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించలేదన్నారు. ఈ నేపథ్యంలో వినూత్న రీతిలో దశలవారీగా కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు పిఠాపురం పురుహూతిక అమ్మవారి సన్నిధిలో గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి కూలీకి పని కల్పించడమే లక్ష్యం

తాళ్లరేవు: ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీవో తేజస్విని చెప్పారు. కోరింగ పంచాయతీ వద్ద ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపుపై శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. సర్పంచి పెయ్యల మంగేష్ అధ్యక్షతన జరిగిన సభలో తెదేపా క్లస్టర్ సమన్వయకర్త టేకుమూడి లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ మాట్లాడారు. కొత్త పనులు గుర్తించి ఉపాధి కూలీలకు పని కల్పించాలని కోరారు. ఇప్పటికే గుర్తించిన పనులను ఫీల్డ్ అసిస్టెంటు సభలో వివరించారు.

భక్తిశ్రద్ధలతో గౌరమ్మ నోములు


చినబొడ్డు వెంకటాయపాలెంలో పూజలు


గౌరీదేవిగా దుర్గాడ లలితాదేవి

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం, అర్బన్ ప్రాంతాల్లో శనివారం అట్లతద్ది పండగను పురస్కరించుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో నోములు ఆచరించారు. తెల్లవారు జామున ఉపవాసాలతో ప్రారంభమైన గౌరీదేవి వ్రతాన్ని రాత్రి చంద్ర దర్శనంతో ముగించారు.

గొల్లప్రోలు: అట్లతద్ది పురస్కరించుకుని గొల్లప్రోలు దుర్గాడ శివాలయంలోని లలితాదేవిని గౌరీదేవిగా అలంకరించారు. నోము ఆచరించే మహిళలు పెద్దఎత్తున అమ్మను దర్శించుకున్నారు. కొత్తగా వివాహమైన యువతులకు అట్లతో వాయినాలు ఇచ్చారు.

కొత్తపల్లి: మండలంలోని మహిళలు ఉదయం నుంచి ఉపవాసం ఉంటూ అట్లతద్ది పూజలు చేశారు. సాయంత్రం స్థానిక చెరువు, కాలవల్లో గంగాదేవికి పూజలు చేశారు.

కరప: మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి ప్రత్యేక పూజలు చేయడంతో గ్రామాల్లో అట్లతద్ది పండగ వెల్లివిరిసింది. తద్ది నోమును పురస్కరించుకుని మహిళలు ఉపవాసాలతో నోములు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఊయలలు పండగకు మరింత శోభ తెచ్చాయి.

కాజులూరు: మండలంలోని గ్రామాల్లో శనివారం అట్లతద్ది పండగను మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామున ఆలయాలకు, కాలువల వద్దకు వెళ్లి గౌరీదేవికి, గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తాళ్లరేవు: మండలంలో అట్లతద్దిని మహిళలు భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఆచరించి సాయంత్రం గోదావరి ఒడ్డున గౌరమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గౌరమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు.

భూసమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

కరప: భూసర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామసభలు దోహదపడతాయని తహసీల్దారు ఎన్.సత్యనారాయణ సూచించారు. పాతర్లగడ్డలో శనివారం ఆయన రీ సర్వే గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

కాజులూరు: భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దారు ఎల్.శివకుమార్ అన్నారు. జగన్నాథగిరిలో గ్రామ సభ నిర్వహించి మాట్లాడారు.

23 నుంచి తాళ్లరేవులో..

తాళ్లరేవు: భూసమస్యల పరిష్కారానికి ఈనెల 23 నుంచి నవంబరు 8 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తామని తహసీల్దారు పితాని త్రినాథ్ తెలిపారు.

పెద్దాపురంలో..

పెద్దాపురం: మండలంలో ఈ నెల 22 నుంచి నవంబరు 21 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు.

పెదపూడి: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 22 నుంచి నవంబరు 16 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు సీతాపతిరావు తెలిపారు. గ్రామంలో రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయన్నారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు.

నిర్మాణ పనుల తనిఖీల్లో డ్వామా పీడీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఎ.కె.మల్లవరంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను అభివృద్ధి పరిచేందుకు నిర్వహిస్తున్న పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి శనివారం తనిఖీ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ్ గతనెలలో ఎ.కె. మల్లవరంలో పర్యటించిన సమయంలో బురదమయంగా ఉన్న రెండు రోడ్ల నిర్మాణ పనులకు రూ.24 లక్షలు నిధులు మంజూరుచేశారు. సదరు నిధులతో రోడ్డు పనులను ప్రారంభించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని పీడీ ఉపాధి పథకం అధికారులను ఆదేశించారు. ఏపీవో కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కెనాల్ రోడ్డుకు మరమ్మతులు

గుంతలను పూడ్చించిన తెదేపా నాయకులు


జి.మేడపాడు పి.బి.దేవం రోడ్డులో చదును చేస్తున్న జేసీబీ

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: గుంతలతో ప్రమాదకరంగా ఉన్న కెనాల్ రోడ్డుకు శనివారం తెదేపా నాయకులు మరమ్మతులు చేపట్టారు. కాకినాడ జిల్లా తెదేపా రైతు విభాగం అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనుబాబు, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్ కలిసి తమ సొంత నిధులు రూ. 5 లక్షలు వెచ్చించి రోడ్డులో మరమ్మతులు చేపట్టారు. జి.మేడపాడు నుంచి పెదబ్రహ్మదేవం వరకు సుమారు 7 కి.మీ. మేర జేసీబీతో రోడ్డును చదును చేయించి కంకరతో గుంతలు పూడ్చారు. ఈ రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుతున్నాయని, వైకాపా పాలనలో మరమ్మతులు లేక మరింత అధ్వానంగా తయారైందని శ్రీనుబాబు పేర్కొన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూడలేకే తమ సొంతనిధులతో మరమ్మతులు చేయిస్తున్నట్లు వీరు తెలిపారు.

జన సురక్ష బీమాతో భరోసా

తాళ్లరేవు: బ్యాంక్ ఖాతాదారులు సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా పథకాల్లో చేరడం ద్వారా భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం.విశ్వనాథ్ అన్నారు. ఆర్యవైశ్య సంఘం భవనంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమంపై ఎస్ఎల్‌బీసీ, ఏపీ లీడ్‌బ్యాంక్ సహకారంతో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సురక్ష యోజనపై ఎఫ్‌టీసీసీ అధికారి విజయలక్ష్మి సూచించారు. ఎల్‌డీఎం సీహెచ్. ఎస్.వి.ప్రసాద్, ఎఫ్‌టీసీసీ కన్వీనర్ పి.అప్పారెడ్డి తదితరులు మాట్లాడారు. మేనేజర్ పి.లోవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల స్పందన అభినందనీయం


గుంతల్లో బూడిద వేయిస్తున్న పోలీసులు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పరిధిలో కెనాల్ రోడ్డు, రైల్వే వంతెన, స్టేషన్ సెంటర్‌లో రోడ్ల మధ్యలో ఏర్పడిన గుంతలను శనివారం డీఎస్పీ ఆదేశాల మేరకు సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్, ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు పూడ్చించారు. క్రషర్ బూడిదను తెప్పించి గుంతల్లో వేయించారు. దీంతో పలువురు వాహనదారులు పోలీసులను అభినందించారు.

పాఠశాలలో భోజన కంచాలు అందజేత

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణం వరహాలయ్యపేటలోని బచ్చు వీరరాఘవమ్మ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సుమారు రూ.3 వేలు విలువైన భోజన కంచాలను శనివారం మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి ప్రతినిధులు అందజేశారు. పట్టణానికి చెందిన దంగేటి బుల్లిరాజు గుప్తా, లక్ష్మీల వివాహ రోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన కంచాలను పాఠశాలకు సంస్థ వ్యవస్థాపకుడు రాజేష్ కుమార్, సభ్యురాలు కొమ్మోజు లక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గుడాల కల్పన, ఉపాధ్యాయులు పి.శాంతకుమారి పాల్గొన్నారు.

27న బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల క్రీడాకారుల ఎంపిక ఈ నెల 27న రామచంద్రపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు ముప్పన వీరభద్రస్వామి, కార్యదర్శి వి.సీతాపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి కళాశాల మైదానానికి క్రీడాకారులు హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబరు 8, 9, 10 తేదీల్లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరుగు 9వ ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు విధిగా డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. ఇతర వివరాలకు 94914 26280 నంబరుకు సంప్రదించాలన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పెద్దాపురం: స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని శ్రీవిజయలక్ష్మి ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు పేర్కొన్నారు. డాక్టర్ విజయక్ష్మి, డాక్టర్ మాధవరెడ్డిలతో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెట్టు పైనుంచి పడి యువకుడి మృతి

కరప, న్యూస్‌టుడే: కొబ్బరికాయలను దింపేందుకు చెట్టు ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు ఎస్సై టి.సునీత తెలిపారు. డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం కాపవరానికి చెందిన పిల్లి శ్రీను గణేష్(35) కొబ్బరికాయల దింపే కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శనివారం కరప మండలం వడ్డిపాలెంలోని కొబ్బరికాయలు దింపేందుకు వచ్చి చెట్టు ఎక్కారు. పైనుంచి గణేష్ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలై అపస్మారకస్థితికి చేరుకున్నారు. స్థానిక రైతులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై మృతుడి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ కేసు

పెద్దాపురం: పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన కొత్తం వెంకట శ్రీనివాసరావు, ఊడి శ్రీనులపై శనివారం ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసినట్లు పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు. గత నెల 23న దివిలి గ్రామంలో జరిగిన గ్రామసభలో వీరిద్దరూ తమను కులం పేరుతో దూషించి అవమానించారంటూ ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గొడత లక్ష్మితోపాటు మరికొందరు లఖితపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మోసగించిన యువకుడిపై..

కరప: ప్రేమ పేరుతో నమ్మించి మోసగించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సునీత తెలిపారు. కరప మండలంలోని ఓ యువతిని నడకుదురులోని పి.విజయ్ ప్రేమ పేరుతో మోసగించాడు. తనను శారీరకంగా హింసించాడంటూ యువతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనాల చోరీకి మైనర్ల యత్నం

సర్పవరం జంక్షన్: ఇద్దరు మైనర్లు ద్విచక్రవాహన చోరీకి ప్రయత్నించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. కాకినాడ అర్బన్ 2వ డివిజన్ గ్రంధి కల్యాణమండపం ప్రాంతంలో ఇద్దరు విద్యార్థులు వాహనం తాళం తీయడానికి ప్రయత్నించారు. గమనించిన స్థానికులు వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలంలో మైనర్లను పోలీసులు విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో మందలించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు సమాచారం. దీనిపై ఫిర్యాదు రాలేదని సర్పవరం పోలీసులు తెలిపారు.

అక్రమంగా బాణసంచా తయారీ.. ముగ్గురి అరెస్టు

గొల్లప్రోలు: మండలంలోని చేబ్రోలు శివారు పొలాల్లో పాతషెడ్డులో అనుమతులు లేకుండా బాణసంచా తయారీ, నిల్వ చేసిన ఘటనపై ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎన్.రామకృష్ణ శనివారం తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి ఆ ప్రాంతంలో దాడి చేయగా బాణసంచా నిల్వలను గుర్తించామన్నారు. ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పెద్దాపురానికి చెందిన జుత్తుక రమేష్, జుత్తుక శ్రీను, కరకా శ్రీనులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వాటి విలువ రూ.89 వేలు ఉంటాయన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

గంజాయి తరలిస్తున్న నలుగురు..

యానాం: మోటార్ సైకిల్‌పై గంజాయి తరలిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ రాజశేఖరన్ వివరాల ప్రకారం.. యానాం ఫెర్రీరోడ్డుకు చెందిన సంగాడి మహేష్‌బాబు, అయ్యన్ననగర్‌కు చెందిన పెసంగి నాని, పెనుపోతు విజయదుర్గావరప్రసాద్, తాళ్లరేవు మండలం సీతారామపురం శివారు ప్రతాప్‌నగర్‌కు చెందిన గెడ్డం రాజు అరకిలో గంజాయిని విక్రయించేందుకు తరలిస్తుండగా మెట్టకూరులోని రీజెన్సీ పాఠశాల సమీపంలో ఎస్సై మురుగానందన్ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి గంజాయి, మోటార్‌సైకిల్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

కాజులూరు: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్ హెచ్చరించారు. శనివారం కాజులూరు మండలం గొప్పురేవు వంతెన వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాదగయ ఈవో బాధ్యతల స్వీకరణ



పిఠాపురం: పిఠాపురం పాదగయ ఈవోగా కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన ఆయన కుక్కుటేశ్వర, దత్తాత్రేయ, రాజరాజేశ్వరి, పురుహూతిక దేవతా మూర్తులను దర్శించుకున్నారు. రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఈవోగా పని చేస్తున్న ఈయనకు దేవాదాయశాఖ అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా తుని లోవ దేవస్థానం ఈవో విశ్వనాథరాజు 22 రోజుల క్రితం పాదగయ ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతలో జగన్మోహన్ శ్రీనివాస్ మళ్లీ ఈవోగా నియమించడం గమనార్హం.

బాధితులకు ఆర్థికసాయం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొత్తమూలపేట గ్రామంలో ఇటీవల కొత్తపల్లి కుమారి అనారోగ్యంతో మృతిచెందారు. వారి ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా ఇబ్బంది పడడంతో గ్రామ యువకులు, స్ఫూర్తి ఫౌండేషన్ సంస్థ రూ.30 వేలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఒత్తిడిని జయించాలి


విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీఈవో రమేష్

సామర్లకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఒత్తిడిని జయించి విజయాలు సాధించే దిశగా అడుగులు వేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ అన్నారు. శనివారం సామర్లకోట నిమ్మతోటలలో ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, సౌకర్యాలను తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారులు వై. శివరామకృష్ణయ్య, పి. పుల్లయ్య, పాఠశాల కరస్పాండెంట్ ఎస్వీవీజీ ప్రకాష్, సీఆర్పీలు ఉన్నారు.

మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

తుని గ్రామీణం: తుని మండల పరిధిలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ సత్యరాజ్ తెలిపారు. టెక్నికల్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన ధాన్యం కొనుగోలులో చేపట్టాల్సిన అంశాలపై వివరించారు. తహసీల్దారు ప్రసాద్, మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఎస్.పైడిపాలలో అన్నదానం

రౌతులపూడి: ఎస్. పైడిపాలలో దుర్గాదేవి ఆలయం వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

క్రీడా దుస్తులు అందజేత


క్రీడా దుస్తులతో విద్యార్థులు

రౌతులపూడి: జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్న రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ క్రీడా దుస్తులు సమకూర్చింది. సేవా సంస్థ అధ్యక్షుడు నరహరశెట్టి సూరిబాబు, హెచ్ఎం కోళ్ల రాంబాబు, పాఠశాల ఛైర్మన్ షేక్ సలీం, వర ప్రసాద్, పద్మరాజు తదితరులు దుస్తులను శనివారం క్రీడాకారులకు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

చెత్తపోగులు తొలగించారు

తొండంగి: పీఈచిన్నాయిపాలెం గ్రామంలో పలు వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. సమస్యను పంచాయతీ కార్యదర్శి సూరిబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో చెత్త కుప్పలు తీయించి బ్లీచింగ్ చల్లించారు.

పైపులైను బాగు చేశారు

శంఖవరం: శంఖవరం తపాలాశాఖ కార్యాలయం వీధిలోని పైపులైను లీకై నీరు వృథాగా పోతుంది. సమస్యను కార్యదర్శి శంకరాచార్యులు వద్ద ప్రస్తావించగా సిబ్బందితో పైపులైను బాగు చేయించారు.

కాలువలు శుభ్రం

శంఖవరం: కత్తిపూడి 4వ వార్డు కాలువల్లో మురుగు కదలక దుర్వాసనతో పాటు దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వీరబాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సిబ్బందితో శుభ్రం చేయించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

సమయం: ఉ॥ 10 గం॥ నుంచి మ॥ ఒంటి గంట మధ్య మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస వసతులు కరవై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలంలో ఆరు గ్రామాల్లో రూ.3.10 కోట్లతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే నెహ్రూ శంకుస్థాపన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. చిల్లంగిలో రూ.50 లక్షలతో చేపట్టనున్న పనులకు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, ఇతర నాయకులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కిర్లంపూడిలో రూ.కోటితో చేపట్టనున్న పనులకు, జగపతినగరంలో రూ.కోటితో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపట్నంలో రూ.34 లక్షలతో నిర్మించిన పశువైద్యశాలను, రూ.24లక్షలతో నిర్మించిన మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును నెహ్రూ, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. నెహ్రూ మాట్లాడుతూ.. జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు రూ.25 కోట్లతో నాలుగు మండలాల్లో పనులు చేపట్టామన్నారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో పంచాయతీలను అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఎంపీపీ తోట రవి, నాయకులు చంటిబాబు, సర్పంచులు మహేంద్రాడ శ్రీలత, వీరంరెడ్డి కాశీబాబు, అల్లు విజయకుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నెహ్రూను కలిసిన కాకినాడ ఎమ్మెల్యే


నెహ్రూకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు

జగ్గంపేట గ్రామీణం: కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసారు. 18న విజయవాడలో సీఎం సమావేశానికి హాజరుకావడంతో పుట్టినరోజు వేడుకలకు హాజరుకాలేకపోయారు. దీంతో శనివారం ఇర్రిపాకలో నెహ్రూ స్వగ్రామం వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్ది

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అట్లతద్ది వేడుకలు శనివారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఉపవాసంతో ఉండి సాయంత్రం గౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో మంచినీటి చెరువులు, కాలువల వద్దకు మహిళలు చేరుకుని గౌరీదేవి పూజలు నిర్వహించారు. నూతన వధువులు ముత్తయిదువులకు వాయినాలు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. జె.కొత్తూరు, కాండ్రేగుల, మల్లిసాల, కాట్రావులపల్లి, రామవరం తదితర గ్రామాల్లో ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


రామవరం:సత్తెమ్మతల్లి


జె.కొత్తూరులో గౌరీదేవి పూజలు



ఘనంగా సత్యదేవుని ప్రాకారసేవ

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచ్చిపై ఆశీనులను చేసి వైదిక బృందం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణతో ఆలయ ప్రాకారం చుట్టూ మూడుసార్లు ఊరేగించారు.

● రామవరంలో ఎన్‌హెచ్‌ని ఆనుకుని నూతనంగా నిర్మించిన ఆలయంలో సత్తెమ్మతల్లి అమ్మవారి విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతిభ చాటారు.. విజేతలుగా నిలిచారు


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని గాయత్రి ఇంగ్లిష్ మీడియం స్కూలులో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ప్రభావం' అనే అంశంపై శనివారం పోటీలు జరిగాయి. విద్యార్థులు తమలోని అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. ఆధునిక పోటీ ప్రపంచంలో అన్ని రంగాలపైనా ఇంటర్నెట్ ప్రభావం ఎంతో ఉందన్నారు. ఇక సామాజిక మాధ్యమాలను సక్రమ పద్ధతిలో యువత వినియోగించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. స్కూలు ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి సమాధాన పత్రాలు పరిశీలించి ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేశారు. పోటీల్లో విజేతలుగా ఇసరపు రక్షిత (9వ తరగతి) మొదటి, పి.సాహితీ (10వ తరగతి) ద్వితీయ, మేడిశెట్టి మౌనిక (8వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి బహుమతులు, ధ్రువపత్రాలను హెచ్ఎం ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. విజేతలను కరస్పాండెంట్ వి.శ్రీరామ చంద్రమూర్తి అభినందించారు.


విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేసిన హెచ్ఎం, నిర్వాహకులు

సీసీ రోడ్ల నిర్వహణ అధ్వానం

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లకు నిర్వహణ కరవై పలుచోట్ల ధ్వంసమవుతున్నాయి. మరికొన్ని చోట్ల సిమెంటు రోడ్ల అంచున ఏ విధమైన మెరక చేయకపోవడంతో కోతకు గురై పగుళ్లు ఏర్పడుతున్నాయి. దీంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సిమెంటు రోడ్లు అనతి కాలంలో పనికిరాకుండా పోతున్నాయి. మరికొన్ని చోట్ల రోడ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో నీరు చేరి మట్టి పేరుకుపోవడంతో అవి కాస్త మట్టి రోడ్లను తలపిస్తున్నాయి.

● జగ్గంపేట మండలం గొల్లలగుంట శివారు సీతంపేట, రాజపూడి, మల్లిసాల, కాట్రావులపల్లి, నరేంద్రపట్నం, కిర్లంపూడి మండలం సోమవరం, సింహాద్రిపురం, జగపతి నగరం, చిల్లంగి గ్రామాల్లో ఇదే తరహాలో గోకవరం, గండేపల్లి మండలాల్లో ఈ పరిస్థితి నెలకొంది. పంచాయతీల పరంగా సిమెంటు రోడ్లకు కనీస నిర్వహణ లేకపోవడంతో ఇళ్ల చెంతన ఉన్న మట్టి

వైకాపా హయాంలో మరమ్మతులు కరవు

రోడ్లపైకి కొట్టుకొచ్చి అడుగు ఎత్తుమేర మట్టినిల్వ చేరుతుంది. వర్షాకాలంలో చిత్తడిగా మారి కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీల్లేకుండా ఉంటుంది


రాజపూడిలో బర్మలు లేక కూలిన సిమెంటు రోడ్డు


సీతంపేటలో రోడ్డు పక్కన మట్టి తొలగి కూలేందుకు సిద్ధంగా సిమెంటు రోడ్డు

డ్రైన్లు లేక రూపు మారి..

గ్రామాల్లో గతంలో నిర్మించిన సిమెంటు రోడ్ల వెంబడి మురుగు కాలువలు నిర్మించకపోవడం వల్ల అటు ప్రజలకు అసౌకర్యంగా ఉండడంతోపాటు రూ.లక్షల నిధులతో నిర్మించిన రోడ్లు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. పలుచోట్ల ఎత్తైన ప్రదేశాల్లో నిర్మించిన రోడ్లపక్కన ఏవిధమైన బర్మలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్ల కింద మట్టి కొట్టుకుపోయి విరిగిపోతున్నాయి. బరువైన వాహనాలు వెళ్లిన సమయంలో ఈ రోడ్లు పగిలిపోయి ధ్వంసమవుతున్నాయి. దీంతో వాటిపై మళ్లీ రోడ్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితి పలు గ్రామాల్లో నెలకొన్నా కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు. గతంలో నిర్మించిన రోడ్లకు నిర్వహణ కరవవ్వడంతో అనతికాలంలోనే అవసాన దశకు చేరుతున్నాయి. దీంతో సిమెంటు రోడ్లపై మళ్లీ రోడ్లు వేస్తున్న పరిస్థితి పలుచోట్ల కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి సిమెంటు రోడ్లపై చేరిన మట్టిని తొలగించడంతోపాటు రోడ్ల వెంబడి బర్మలు ఏర్పాటు చేయాలి. రోడ్ల మన్నికకు తగు చర్యలు చేపట్టాలని పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో సిమెంటు రోడ్లపైకి చేరిన మట్టిని తొలగించేందుకు పంచాయతీల ద్వారా చర్యలు తీసుకుంటాం. సిమెంటు రోడ్ల చెంతన బర్మలు ఏర్పాటు చేసేందుకు మట్టి వేసే పనులు చేపట్టి రోడ్లు పాడవకుండా చర్యలు తీసుకుంటాం.

- ఉమాశంకర్, డీఈఈ, జగ్గంపేట

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ఏలేశ్వరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని జిల్లా మలేరియా వైద్యాధికారి రవికుమార్ అన్నారు. ఏలేశ్వరం మార్కండేయపురంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వైద్యులు శ్రీలక్ష్మి, ఆనంద్, కార్యదర్శి వీర్రాజు సిబ్బంది దైవ కృప, జగదీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నాణ్యతపై అవగాహన కల్పించాలి

శంఖవరం: ధాన్యం నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారి గాంధీ సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ధాన్యం కొనుగోలుపై రైతు సేవా సిబ్బందికి, వీఆర్వోలకు, సాంకేతిక సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కొంతంగి, శంఖవరం, కత్తిపూడి, అన్నవరం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద సాధారణ రకాలకు క్వింటాకు రూ.2300, ఏ గ్రేడు రూ.2320 ల చొప్పున కొనుగోలు చేస్తామన్నారు.

పల్లె పండగతో సమగ్రాభివృద్ధి


జె.అన్నవరంలో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. 'పల్లె పండగ'లో భాగంగా శనివారం తూర్పులక్ష్మీపురం, జె.అన్నవరం, మర్రివీడు, ధర్మవరం, టి.రాయవరం, ప్రత్తిపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల తమ్మయ్యబాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, సర్పంచులు గుడాల విజయలక్ష్మి, తటవర్తి సుబ్బారావు, నాయకులు బొల్లు కొండబాబు, కృష్ణబాబు, కొమ్మల కన్నబాబు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

తొండంగి, న్యూస్‌టుడే: 'పల్లె పండగ' ద్వారా గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా గ్రామాభివృద్ధి జరుగుతుందని తెదేపా నాయకుడు యనమల రాజేష్ అన్నారు. ఎమ్మెల్యే దివ్య ఆదేశాల మేరకు శనివారం వేమవరం, తొండంగి, సీతారాంపురం, కొమ్మనాపల్లి గ్రామాల్లో 'ఉపాధి' నిధులతో మంజూరైన సీసీ రహదారులకు ఆయన శంకుస్థాపన చేశారు. నాయకులు కొయ్యా కేశవ, బంటుపల్లి అన్వేష్, దూలం మురళి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణం


ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

తుని గ్రామీణం: ఎస్.అన్నవరం శివారు రామకృష్ణాకాలనీలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి కూటమి నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.ఏడు లక్షల వ్యయంతో పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెదేపా నాయకుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు తెలిపారు. నాయకులు అప్పన రమేష్, బండారు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ముద్రగడ పరామర్శ

ప్రత్తిపాడు: మండల వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను కుటుంబాన్ని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం శనివారం పరామర్శించారు. వైస్ ఎంపీపీ తండ్రి వీరరాఘవులు ఇటీవల మృతి చెందారు. రాచపల్లిలోని శ్రీను ఇంటికి వెళ్లి ముద్రగడ సానుభూతి తెలిపారు. నాయకులు గౌతు స్వామి, ఆర్.నాని, దొరబాబు, రమణ, తదితరులు శ్రీనుని పరామర్శించిన వారిలో ఉన్నారు.

కోత నివారణకు శాశ్వత చర్యలేవీ..!



ఇ.గోకవరం సమీపంలోని సుబ్బారెడ్డి సాగర్ వరద కాలువపై నిర్మించిన వంతెన అప్రోచ్‌లు ఏటా కోతకు గురవుతున్నాయి. ఎగువ నుంచి వచ్చే వర్షపు నీటితో వంతెనకు ఇరువైపుల ఈ పరిస్థితి ఉంటోంది. ఇటీవల వర్షాలకు అదే పునరావృతం కాగా తాత్కాలికంగా కోత నివారణ చర్యలు చేపట్టారు. శనివారం కురిసిన వర్షానికి మళ్లీ మట్టి కొట్టుకుపోతోంది. సాగర్‌కు వెళ్లడానికి, మెట్టుచింత, ఉలిగోగుల, ఎరకంపాలెం ధార వెళ్లేందుకు ఈ వంతెన దాటే వెళ్లాలి. శాశ్వత చర్యలు చేపడితే ఏటా ఈ ప్రయాస తప్పుతుంది.

-న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు

తుని గ్రామీణం, శంఖవరం, తొండంగి, కిర్లంపూడి, రౌతులపూడి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే చేసిన గ్రామాల్లో రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శనివారం ఎస్.అన్నవరం గ్రామ పరిధిలోని తహసీల్దారు ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతులు పేర్కొన్న సమస్యలను వారం రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని రెవెన్యూ అధికారులు తెలిపారు. వైస్ ఎంపీపీ సత్యనారాగేశ్వరరావు, తెదేపా నాయకుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని శంఖవరం తహసీల్దార్ పోతురాజు అన్నారు. గౌవరంపేట గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పలు వినతులు స్వీకరించారు. మొత్తం 66 వినతులు వచ్చాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఆర్.ఐ రేవతి, రెవెన్యూ సిబ్బంది సూర్య పాల్గొన్నారు.

● రైతుల భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తొండంగి తహసీల్దారు మురార్జీ అన్నారు. ఆనూరులో శనివారం గ్రామసభలో రైతుల నుంచి 21 ఫిర్యాదులు స్వీకరించారు. ఆర్ఐ రాజారావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

● రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహించి రైతులనుంచి వినతులు స్వీకరిస్తున్నామని కిర్లంపూడి తహసీల్దార్ ఎ.చిరంజీవి తెలిపారు. తామరాడలో సర్పంచి తోట అయ్యన్న అధ్యక్షతన భూ సమస్యల పరిష్కారం కోసం శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు గోకాడ దుర్గానాగేంద్రకుమార్‌రాజా, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐ సత్యాదేవి, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శి, రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● బలరాంపురం గ్రామంలో శనివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టరు దినేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. 30 మంది ఫిర్యాదులు అందజేశారని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.


గౌవరంపేటలో వినతులు స్వీకరిస్తోన్న తహసీల్దార్ పోతురాజు


ఎస్.అన్నవరంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దారు ప్రసాద్

22 నుంచి రీ సర్వే గ్రామసభలు

ప్రత్తిపాడు: మండలంలో రీసర్వే జరిగిన గ్రామాల్లో ఈనెల 22 నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు సూర్యప్రభ తెలిపారు. రీ సర్వే అనంతరం భూ సంబంధ వివరాలు నమోదులో రైతులకు ఉన్న సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటామన్నారు. అక్టోబరు 22న బురదకోల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో, 23 పాండవులపాలెంలో, 24న బవురువాకలో, 25న వెంకటనగరం, తోటపల్లి గ్రామాల్లో, 26న యూజేపురంలో, 29న పోతులూరులో గ్రామసభలు జరుగుతాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు సూచించారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గిరిజన పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

తుని గ్రామీణం: వి.కొత్తూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది శనివారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామన్నారు. హెచ్ఎం విజయకుమారి, సిబ్బంది సహకారం అందజేశారు.


సమావేశంలో రోటరాక్ట్ ప్రతినిధులు

రోటరాక్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు

తుని: రోటరాక్ట్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని ప్రతినిధులు సూచించారు. పట్టణంలోని ఆదిత్య కళాశాలలో 'సమ్మోహన' పేరుతో క్లబ్ జోనల్ మీట్- 2ను శనివారం నిర్వహించారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ రిప్రజెంటేటివ్ (ఎలక్ట్ 3020) కె.కృష్ణ, జెడ్ఆర్ఆర్(జోన్-2)చాము కళాశాల ప్రిన్సిపల్ ఎం.దీప్తి మాట్లాడుతూ.. యువత సామాజిక సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించడం మంచి పరిణామమన్నారు.

రింక్‌లో రయ్ రయ్‌మంటూ...

స్కేటింగ్‌లో విద్యార్థుల సత్తా

తుని, తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 14వ వార్డు రాజా రాజ బాబు పార్కు ఆవరణలో రోజూ పిల్లల సందడి కనిపిస్తుంది. కాస్త ఆగి చూస్తే.. రోలింగ్ స్కేటింగ్ రింక్‌లో రయ్.. రయ్‌మంటూ దూసుకుపోతున్న రేసర్లు కనిపిస్తారు. కాలుకి చక్రాల స్కేటింగ్ షూస్, ప్రత్యేక దుస్తులు, శిరస్త్రాణం వంటివి ధరించి ఉల్లాసంగా, ఉత్సాహంగా వారు చేసే విన్యాసాలు అబ్బురపరుస్తున్నాయి. ఐదేళ్ల చిన్నారుల నుంచి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల వరకూ అనేక మంది శిక్షకులు ఈశ్వర్, వంశీ వద్ద శిక్షణ పొందుతున్నారు. గత ఏడాదిన్నరలో ఎందరో విద్యార్థులు తమ శిక్షణ పూర్తి చేసుకుని వివిధ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించారు. తాజాగా శిక్షణ పొందుతున్న బ్యాచ్‌లో కొందరు విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో తమ అభిప్రాయాలు పంచుకున్నారిలా..


స్కేటింగ్ రింక్‌లో విద్యార్థుల శిక్షణ

తునిలో రూ.30 లక్షలతో అభివృద్ధి

పురపాలక సంఘం రూ.30 లక్షలు వెచ్చించి పట్టణ పరిసర ప్రాంతాల పిల్లల కోసం ఈ రోలింగ్ స్కేటింగ్ రింక్‌ను అభివృద్ధి చేసింది. సుమారు 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పు ఉన్న ఈ రింక్ ప్రాంగణంలో ఒకేసారి 50 మంది రేసర్లు సాధన చేసేందుకు వీలుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంగణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి పనులు చేపట్టారు.

జాతీయ స్థాయిలో రాణించాలనేది లక్ష్యం



ఏడాదిన్నరగా స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నా. ఇప్పటికి జిల్లా స్థాయి పోటీల్లో రెండు బంగారు, రెండు రజత, మరో మూడు కాంస్య పతకాలు సాధించాను. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్, అసోసియేషన్ పోటీల్లో పాల్గొన్నాను. జాతీయస్థాయిలో ఛాంపియన్‌షిప్ సాధించాలనేది లక్ష్యం.

- టి.కళానిధి, 9వ తరగతి, తుని

కొత్తగా అనిపిస్తోంది...



టీవీలు, సినిమాల్లో చూసే స్కేటింగ్‌ను నేను కూడా నేర్చుకోవడం ఎంతో కొత్తగా, ఆనందంగా అనిపిస్తోంది. మొదట కొంత ఇబ్బంది పడినా ప్రస్తుతం అందరితోపాటు ఆడుతున్నాను. కొన్ని నెలల కిందట జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ఇంకా బాగా నేర్చుకుని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలనుకుంటున్నాను.

- జి.రిత్విక్, 6వ తరగతి, తుని

ధర్మవరంలో కళాసందడి ప్రారంభం


ధర్మవరంలో ప్రదర్శన

ప్రత్తిపాడు: ధర్మవరం గ్రామంలో గౌరీదేవిని కొలువుదీర్చిన అనంతరం పగటి పూట కళా ప్రదర్శనలకు గ్రామస్థులు శనివారం శ్రీకారం చుట్టారు. కార్తిక పౌర్ణమి వరకూ పురాణ, ఇతిహాసాల్లోని ఘట్టాలను సంక్షిప్తంగా ప్రదర్శిస్తారు. వేంకటేశ్వరుని వైభవాన్ని చాటుతూ గ్రామంలోని కళాకారులు తొలి ప్రదర్శన ఇచ్చారు. గ్రామానికి చెందిన బలిజ వీర్రాజు, బర్ల రాజబాబు, మడబాల బాబ్జీ ఈ ప్రదర్శన ఇచ్చారు. రాయి సుబ్బారావు ఆహార్యాన్ని అందజేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని పట్టణం: తుని రైల్వేపోలీస్ స్టేషన్ పరిధిలో గొల్లప్రోలు - రావికంపాడు స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (35) శనివారం ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడి మృతి చెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుని వివరాలు తెలియలేదని, తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచామన్నారు. వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

పిడుగుపాటుకు పాడిగేదె..

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాండ్రేగుల గ్రామంలో శనివారం పిడుగుపడి పాడిగేదె మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం ఆకాశంలో ఉరుములు, మెరుపులతో భారీశబ్ధాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామానికి చెందిన బొదిరెడ్డి వీర్రాజు పొలంలో గేదెలను మేపుతుండగా పిడుగుపడి గేదె మృతిచెందింది.